క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎంపీపీ స్రవంతి

ఎలిగేడు: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించేలా గ్రామాల్లో ప్రజలకు వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఎంపీపీ తానిపర్తి స్రవంతి సూచించారు. ఎలిగేడు మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ నులిపురుగు నివారణ (ఎన్‌డీడీ), మిషన్ ఇంద్రధనస్సు(ఐఎంఐ), సీజనల్ వ్యాధులపై ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు, ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. మిషన్ ఇంద్రధనస్సులో చిన్న పిల్లలకు, గర్భిణులకు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంపై మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విజేందర్, ఎంపీవో అనిల్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు రెయిన్ కోట్లు అందజేత



రెయిన్ కోట్లు అందజేస్తున్న మేనేజర్

సుల్తానాబాద్: గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ అంతటి సంతోష్ కుమార్, మాజీ జెడ్పీటీసీ ఐల రమేశ్ పట్టణంలోని చిరువ్యాపారులకు రెయిన్ కోట్లు అందజేశారు. బ్యాంక్ ఆవరణలో 10వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం అందజేశారు. బ్యాంక్ మేనేజర్ అంతటి సంతోష్‌కుమార్, మొలుగూరి అంజయ్య, సిబ్బంది తిరుపతి, రమేశ్‌గౌడ్, మౌని క, వరలక్ష్మి, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, నల్ల శ్రీ నివాస్, బైరగోని రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సదస్సు వాయిదా

కమాన్‌పూర్: ముత్తారం మండల కేంద్రంలోని శ్రీవెంకటలక్ష్మి గార్డెన్‌లో బుధవారం జరిగే విద్యుత్ వినియోగదారుల సదస్సు వాయిదా వేసినట్లు సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల్ తెలిపారు. వర్షాల నేపథ్యంలో సదస్సు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ కుట్రలు

మంథని: రైతును రాజుగా చూడాలని సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తుంటే ఉచిత కరెంట్‌పై కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అన్నారు. మంథని మండలం గుంజపడుగు రైతువేదికలో మంగళవారం రైతులతో సమావేశమై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు తీరుకు నిరసనగా తీర్మానించారు. ఏనాడూ కాంగ్రెస్ రైతుల గురించి ఆలోచన చేయలేదన్నారు. కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోకి రాకుండా తరమికొట్టాలన్నారు. సమావేశంలో సర్పంచ్ కుంట రాజు, ఎంపీపీ కొండ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ ఉన్నారు.

ఆలయానికి మైక్‌సెట్ బహూకరణ



మైక్‌సెట్ అందజేస్తున్న సదయ్యగౌడ్

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం మంచిరామి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి బీజేపీ నాయకులు ఏగోలపు సదయ్యాగౌడ్ మంగళవారం మైక్‌సెట్ అందించారు. తిరుపతి, లింగయ్య, సంపత్, కుమార్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కమాన్‌పూర్: రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కొవ్వూరి సురేశ్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.18వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం సర్పంచ్ పల్లె ప్రతిమ అందజేవారు. ఎంపీటీసీ దర్ముల రాజసంపత్, ఉపసర్పంచ్ సత్యారెడ్డి, వార్డుసభ్యులు ఉడత శంకర్, రవి, సదాలక్ష్మి, నాయకులు పీవీ.రావు, బాద్రపు ప్రశాంత్ పాల్గొన్నారు.

చిత్రకథ







ఇవి కార్పొరేషన్ రోడ్లే!

గోదావరిఖని: ఇటీవల కురిసిన వర్షాలకు కార్పొరేషన్‌లోని రోడ్లన్నీ బురదమయంగా మారాయి. ఏటా రూ.వందకోట్లు నిధులు కార్పొరేషన్‌కు మంజూరవుతున్నా రూపురేఖలు మాత్రం మారడం లేదు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ డిమాండ్ చేశారు.

డప్పు కళాకారుడికి జానపద యువ కళారత్న పురస్కారం



పురస్కారం అందుకుంటున్న మహేశ్

జూలపల్లి: మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు మల్లారపు మహేశ్ సర్వే సుఖినోభవంతు అవార్డ్స్‌లో భాగంగా జానపద యువ కళారత్న 2023 అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య కళానిలయంలో ఆదివారం సర్వే సుఖినోభవంతు అవార్డ్స్ ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు కళలో నైపుణ్యం ప్రదర్శించిన మహేశ్‌కు అవార్డు రాగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అభినందించారు. కొప్పర్తి సురేందర్, మొగిలి రాకేశ్, బండారి సాయికుమార్, దిడ్డి సాయికుమార్ హర్షం వ్యక్తం చేశారు.

కురిసిన వర్షం.. అన్నదాత హర్షం



గోపరపల్లెలో అలుగు పారుతున్న చెరువు

ఓదెల: మండలంలో మంగళవారం వర్షం కురిసింది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం పొద్దంతా కురవడంతో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. మండలంలోని గోపరపల్లె చెరువు మత్తడి పరవల్లు తొక్కుతోంది.

ఎలిగేడులో..

ఎలిగేడు: మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన వర్షానికి రైతులు వ్యసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వరి నాట్లకోసం దుక్కులు దున్నడంతోపాటు, నాట్లు వేస్తున్నారు.

పత్తి రైతుల హర్షం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ముసురు వాన కురిసింది. పత్తి విత్తనాలు నాటిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెన్నై అన్నా సెంటినరీ గ్రంథాలయం సందర్శన



గ్రంథాలయంలో జెడ్పీచైర్మన్ పుట్ట మధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్

జూలపల్లి: ఆసియా ఖండంలోనే రెండో అతి పెద్దదైన చెన్నై సెంటినరీ గ్రంథాలయాన్ని జెడ్పీ పరిషత్ చైర్మన్ పుట్ట మధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ మంగళవారం సందర్శించారు. అందులోని మౌలిక వసతులు, పుస్తకాలు, పాఠకులు సందర్శించే సమయాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి



వినతిపత్రం ఇస్తున్న లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండలంలోని వివిధ గ్రామాల్లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి అర్హులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు. ధర్నా అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మల్లారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని ధర్మారం, ఖిలావనపర్తి, నర్సింగపూర్, కటికెనపల్లి, కొత్తూరు గ్రామాల్లోని ప్రభుత్వ భూములను కొంతమంది నాయకులు అక్రమ దారిలో పట్టాలు చేయించుకుని విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలకు అందించాలన్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా అధికారులు స్పందించడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అక్రమదారిలో పట్టాలు చేయించుకున్న వారిని జిల్లాస్థాయి అధికారులు గుర్తించి పట్టాలు రద్దుచేసి అర్హులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, పత్తిపాక ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం చూపండి



గోదావరిఖని: వినతిపత్రం ఇస్తున్న సిబ్బంది



మంథనిలో..

పెద్దపల్లిరూరల్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు, పంచాయతీ కార్మికసంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు పట్టణంలోని అమరవీరుల స్తూపం నుంచి బస్టాండ్, అయ్యప్ప టెంపుల్ కూడలి మీదుగా క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. నాయకులు లచ్చయ్య, రాజబాబు, గౌసోద్దీన్, సత్యనారాయణ, రాజయ్య, రాజమొగిలి, అశోక్, కనుకయ్య, నరేశ్, ప్రభాకర్, రాజేశ్వరి, దీపిక, శంకరమ్మ, స్వప్న, నర్సయ్య, శ్రీనివాస్, రహీమ్, రాజేశం, శంకర్, మహేందర్, శ్రీకాంత్ ఉన్నారు.

పంచాయతీ కార్మికుల ర్యాలీ

గోదావరిఖని: గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేలా చొరవ చూపాలని కోరుతూ పంచాయతీ కార్మికులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి క్యాంపు సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రామాచారి, సురేష్, శ్రీనివాస్, శంకర్, కరుణాకర్, విద్యాకర్, ఆనంద్, రాజు, రామస్వామి పాల్గొన్నారు.

13వ రోజుకు చేరిన సమ్మె

జూలపల్లి: గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె 13వ రోజుకు చేరింది. జోరు వానలో సైతం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న దీక్షా శిబిరంలో పాల్గొని నిరసన తెలిపారు. కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సంపత్‌కుమార్, కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు అమరగాని పురుషోత్తం, మధు, గౌరవాధ్యక్షుడు ఆసంపెల్లి బాణయ్య, అప్సర్, రెడ్డి మల్ల నాగేశ్వర్, వేల్పుల భాస్కర్, బద్రి లక్ష్మన్, మల్లారపు రాజయ్య, వెంకటేశం, స్వామి, లక్కాకుల రాజేశం ఉన్నారు.



కమాన్‌పూర్: అంబేద్కర్ విగ్రహానికి వినతి

అంబేద్కర్ విగ్రహానికి వినతి

కమాన్‌పూర్: రామగిరి మండలంలో మంగళవారం పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం నుంచి డప్పుల చప్పులతో ర్యాలీగా వెళ్లి సెంటినరీకాలనీ అంగడి బజారు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కన్నూరి రాంచందర్, కనుకయ్య, శ్రావణ్, శంకర్, రాధ, మల్లమ్మ, లక్ష్మీనారాయణ, నిరంజన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.

మంథనిలో..

మంథని: గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందించారు. మంగళవారం సమ్మె శిబిరం నుంచి ఎమ్మెల్యే కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. ఎమ్మెల్యే లేకపోవడంతో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు బూడిద గణేశ్, గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాసిపేట అశోక్, ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లికార్జున్, నాయకులు అక్కపాక ప్రభాకర్, మిట్ట శ్రీనివాస్, ఎనగందుల వెంకటేశ్, తుంగాని శంకర్ ఉన్నారు.

తెగిన తాత్కాలిక మట్టిరోడ్డు



ఓడేడ్ మానేరు వంతెన వద్ద తెగిన మట్టిరోడ్డు

కమాన్‌పూర్: ముత్తారం మండలం ఓడేడ్ మానేరు వంతెన వద్ద మానేరు వాగులో ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టిరోడ్డు వరదు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దపల్లి జిల్లా నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వాహనాల రాకపోకల కోసం మానేరు వాగులో ఎండాకాలంలో తాత్కాలిక మట్టిరోడ్డును ఏర్పాటు చేశారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మానేరులో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో మట్టిరోడ్డు తెగిపోయింది. దీంతో ఇరు జిల్లాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

బిల్లు ప్రవేశపెట్టకుంటే విశ్వరూప మహాసభ నిర్వహిస్తాం



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గోదావరిఖనిటౌన్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టకుంటే హైదరాబాద్‌లో విశ్వరూప మహాసభ నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి గుండ్ల రాకేశ్ తెలిపారు. స్థానిక 38వ డివిజన్‌లో జరిగిన సమావేశానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే వందరోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మాట మరిచారని ఆరోపించారు. ఇకనైనా ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని లేనిచో ఆందళనలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం 38వ డివిజన్ కన్వీనర్‌గా దుర్గా ప్రసాద్, కోకన్వీనర్‌గా తాండి కిరణ్‌ను ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యశ్వంత్, విశాల్, చందు, దేవేందర్, మల్లికార్జున్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను అస్థిరపరిచేందుకు కుట్ర



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి: బీఆర్ఎస్ పార్టీని అస్థిరపరిచేందుకు కొందరు ప్రజా ఆశీర్వాదయాత్ర పేరుతో దొంగయాత్ర చేపట్టారని పార్టీ రామగుండం నియోజకవర్గ అధికార ప్రతినిధి పర్లపల్లి రవికుమార్ అన్నారు. బసంత్‌నగర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే చందర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్న వారికి గుణపాఠం తప్పదని, కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి మొన్నటివరకు కాంగ్రెస్‌లో ఉండి.. ఇప్పుడు బీఆర్ఎస్, చందర్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఎమ్మెల్యే ఉద్యోగాల పేరిట డబ్బులు వసూలు చేసినట్లు నిరూపిస్తే తాము రాజకీయ సన్యాసం తీసుకుంటామని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, మండల కో–ఆప్షన్ సభ్యులు సర్వర్‌పాషా, నాయకులు నారాయణదాసు మారుతి, ముల్కల కొమురయ్య, శంకర్, దేవరాజ్, గద్వాల నరేశ్, మదన్‌మోహన్‌రావు, తీగల కొమురయ్య, మాదాసు శ్రీనివాస్, సమ్మయ్య, బదుగు మహేందర్ పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మంథని చందు

కమాన్‌పూర్: ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో ఆగస్టు 2న తలపెట్టిన మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని చందు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఆవునూరి లింగమూర్తి, పోచం, సుధాకర్, రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసమే సమ్మె



వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

రామగుండం: హక్కుల సాధన కోసమే సమ్మె చేయడానికి వెనకాడమని ఎన్టీపీసీ రామగుండం కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు అన్నారు. రామగుండం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఎన్టీపీసీ రామగుండం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్స్ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ 38ఏళ్లుగా పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా చాలీచాలని వేతనాలతో 3500 కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలవెన్స్‌పై అదనంగా రూ.10,500 చెల్లించాలని, కనీస బోనస్‌పై 30శాతం పెంచాలని, కార్మికులకు పీటీఎస్, టీటీఎస్‌లో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కేటాయించాలని తదితర 14 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. నిరసనలో నాయకులు కౌశిక హరి, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పరామర్శ

ధర్మారం: రామగుండం కార్పొరేటర్ బదావత్ శంకర్‌నాయక్ తల్లి మోతి అనారోగ్యంతో మరణించింది. పెద్దపల్లి మాజీ ఎంపీ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గడ్డం వివేక్ మంగళవారం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సూర్యనారాయణ, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం ఉన్నారు.

అధ్వానంగా ముత్తారం–మంథని రహదారి



మంథని: మంథని–ముత్తారం ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ఓవర్ లోడ్‌తో ఇసుక లారీలు నడుస్తుండడంతో రహదారి ఛిద్రమైంది. దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షం పడితే గుంతలు నిలిచిన నీరు గమనించక ప్రమాదానికి గురై గాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

నేత్రదానానికి ఇంజినీర్ కుటుంబం అంగీకారం



అభినందన పత్రం ఇస్తున్న ప్రతినిధులు

కోల్‌సిటీ: అంధుల్లో వెలుగులు ప్రసాదించడాని నేత్రాలను దానం చేస్తామని గోదావరిఖనిలోని రామోజు అరుణ్‌కుమార్ కుటుంబం ముందుకు వచ్చింది. స్థానిక పవర్‌హౌజ్ కాలనీలో నివాసం ఉంటున్న అరుణ్ కుమార్, సింగరేణి సంస్థకు చెందిన ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తమ మరణానంతరం నేత్రదానం చేయనున్నట్లు అరుణ్‌కుమార్, తల్లి విజయలక్ష్మి, భార్య భారతి అంగీకరించారు. మంగళవారం వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అరుణ్ కుమార్ కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందించారు. వీరిని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.శ్రవణ్‌కుమార్, ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, సదాశయ సలహాదారులు రమేశ్, జనరల్ సెక్రటరీ లింగమూర్తి, ప్రతినిధులు అభినందించారు.